# దేవునియొక్క పాత్రలను సూచించు పేర్లు

తన ప్రజల జీవితంలో దేవుని పాత్రకు తగినట్టుగా ఆయనకు పలు పేర్లు ఉండునట్టు అవకాశాన్నిచ్చింది. ఈ పాఠంలో ఆ పేర్లలో కొన్నింటిని పరిశోధించి, మనం దేవుని ఎలా భావించాలో మరింత ఎక్కువగా తెలిసికొందాం.

## "న్యాయాధిపతి"

ఆది. 18:25లో తన కేసును వాదించుకొంటూ, అబ్రాహాము దేవుని *Shophet*, "న్యాయాధిపతిగా" సూచించాడు. దుష్టులు అనుభవించే గతినే సొదొమ గొమొర్రాల్లోని ఏ నీతిపరుడైనా అనుభవించడం భావ్యంకాదని అబ్రాహాము తలంచాడు. గనుక భూలోకమంతటికి న్యాయాధిపతి *Shophet* యైనవాడు కొంత దయ చూపాలని అబ్రాహాము వేడుకున్నాడు.

ఈ ప్రత్యేకమైన సందర్భంలో, మానవ దృష్టికి ఏది సరిగా ఉందో దేవుని దృష్టికి కూడా అది సరిగానే ఉంది. ఏదియెలాగున్నా, కొన్ని సార్లు, న్యాయంకాని సంగతులుగా కన్పించినవి సంభవింపనిచ్చినందుకు మానవ మాత్రులు దేవునికి తీర్పు తీర్చారు. ఆయన అసలైన స్వభావమే నీతి గనుక అన్యాయంగా ఉండడం దేవునికి అసాధ్యం. ఆయన "కన్నులు దుష్టత్వము చూడలేనంత పవిత్రమైనవి" మరియు "దుష్టత్వాన్ని" ఆయన ప్రీతితో చూడలేడు (హబక్కూకు 1:13). "ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు యథార్థవంతుడు" (ద్వితీయో. 32:4); "నీతిన్యాయములు నీ సింహాసనమునకు ఆధారములు" (కీర్తన. 89:14).

దేవుని చట్టములలో అనేకములు సరియైనవిగా కనపరచబడుతూ, ఆయన అలా చేయడానికి మంచి కారణాలున్నట్టు మనకు విశ్వాసాన్ని పుట్టిస్తున్నాయి (లేవీ. 19:18; ద్వితీయో. 4:8; 23:24, 25; 24:10–22). విగ్రహారాధనకు సంబంధించిన పిల్లలను చంపడంలో ఆయన నీతిమంతుడై ఉన్నాడని మనం విశ్వసించాలి (1 సమూ. 15); సౌలుయొక్క ఏడుగురు కుమారుల ప్రాణం తీయడంలో (2 సమూ. 21:3, 5, 6); ధర్మ విరుద్ధమైనవారిని, మోయాబీయులను, అమ్మోనీయులను నిరాకరించడంలో (ద్వితీయో. 23:2–6), వ్యాధిని, తుఫానులను అనుమతించడంలో ఆయన నీతిమంతుడని మనం నమ్మాలి. దేవుని మనస్సులో ఏమి ఉందో గ్రహించడానికి మానవ తార్కిక జ్ఞానము సరిపోదు; భూలోకమంతటికి న్యాయం తీర్చువాడు, *Shophet*, సరియైన దానిని చేస్తాడని

అబ్రాహాము విశ్వాసముంచడమే కొన్ని సార్లు అభ్యాస సిద్ధమైన పరిష్కారం.

ప్రతి అన్యాయాన్ని ఆయన సరిచేస్తాడని దేవుని శీలము మనకు అభయమిస్తుంది. తరచుగా, ఆయన జ్ఞానాతిశయమునందు, హేబెలు, నాబోతువంటివారి జీవితాలు రుజువు చేస్తున్నట్టు, ఆయన దిద్దుబాట్లు ఈ జీవిత కాలంలో జరుగవు (ఆది. 4:8; 1 రాజులు 21:1–16 చూడు). ఈ దిద్దుబాట్లనేవి తరువాత లోకంలో, ధనవంతుడు లాజరువలె కొన్ని సార్లు స్థిరపరచబడతాయి. ఏదియెలాగున్నా, దేవుడు ఒకనాడు సమస్తాన్ని చక్క దిద్దుతాడు. ఈ కారణాన్నిబట్టి, ప్రసంగి 5:8ని గుర్తుచేసికో: "ఒక రాజ్యమందు బీదలను బాధించుటయు, ధర్మమును న్యాయమును బలత్కారముచేత మీరుటయు నీకు కనబడిన యెడల దానికి ఆశ్చర్యపడకుము; అధికారమునొందినవారిమీద మరి ఎక్కువ అధికారము నొందినవారున్నారు; మరియు మరి ఎక్కువైన అధికారము నొందినవాడు వారికి పైగా నున్నాడు."

## "కాపరి"

ప్రత్యేకించి దేవుని తిరిగి నమ్మించే వర్ణన ఆది. 49:24లో: *Ro'eh*, "కాపరి" అనేది ఉంది. దేవుడు శ్రద్ధగల కాపరి, *Ro'eh* అనే సంతోషకరమైన భావనను యోసేపు మనస్సులో పెట్టుతూ యాకోబు అతన్ని పురికొల్పాడు. దావీదు కూడా, యెహోవాను *Ro'eh Yisra'el*, "మందవలె యోసేపును నడిపించిన" ఇశ్రాయేలునకు కాపరియై ఉన్నట్టు వర్ణించాడు (కీర్తన. 80:1). దేవుని ప్రజలందరిని "ఆయన మేపు మందగా అతడు చూచాడు" (కీర్తన. 100:3), మరియు తనయందు వ్యక్తిగతమైన శ్రద్ధ తీసికొన్న Ro'eh, కాపరిగాను తాను గొర్రెగాను అతడు పోల్చుకున్నాడు (కీర్తన. 23).

యెహెజ్కేలు దినాల్లో, ఇశ్రాయేలీయులకు కాపరులుగా ఉండవలసిన – ప్రవక్తలు, యాజకులు, రాజులు – దేవునికి ప్రతినిధులుగా నిలిచియుండియు – నమ్మదగనివారుగా రుజువు చేసికొన్నారు. "– తమ కడుపు నింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు శ్రమ; కాపరులు గొర్రెలను మేపవలెను గదా" (యెహెజ్కేలు 34:2). కాపు కాయని గొర్రెలు "చెదరిపోయాయ్, వాటిని గూర్చి విచారించువాడొకడును లేదు, వెదకువాడొకడును లేదు" (యెహెజ్కేలు 34:6). అప్పుడు గొప్ప కాపరి Ro'eh, పరలోకపు కాపరి, "ఇదిగో నేను నేనే నా గొర్రెలను వెదకి వాటిని కనుగొందును" అని తీర్మానించుకున్నాడు (యెహెజ్కేలు 34:11).

దేవుడు తన మాటను దావీదు కుమారుడైన యేసుక్రీస్తునందు ఎలా నెరవేర్చుకున్నాడో కన్పిస్తుంది. "వాటిని మేపుటకై నేను నా సేవకుడైన దావీదును వాటిమీద కాపరినిగా నియమించెదను, అతడు వాటికి కాపరిగా ఉండి వాటిని మేపును" అని దేవుడు తెలియజేశాడు (యెహెజ్కేలు 34:23). ప్రవచింపబడిన "దావీదు," యేసు, గతంలోని కాపరులవలె జీతగాడు కాడు. మంచి గొర్రెల కాపరిగా, గొర్రెలకొరకు ఆయన తన ప్రాణాన్ని పెడతాడు (యోహాను 10:11). ఆయన కొట్టబడతాడు (జెకర్యా 13:7; మత్తయి 26:31), అయితే "గొర్రెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన

నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి దేవుడు ఆయనను మృతులలోనుండి లేపుతాడు" (హెబ్రీ. 13:20). ఆ నిబంధన ద్వారా, మనము గొర్రెలవలె త్రోవనుండి తొలిగిపోయినా, "యిప్పుడు మన ఆత్మలకు కాపరియు అధ్యక్షుడునైన ఆయన వైపుకు మళ్లియున్నాం" (1 పేతురు 2:25). మనము యూదులమో లేక అన్య జనులమో, తనయొద్దకు వచ్చువారిని ఆ గొప్ప కాపరి లక్ష్యపెడతాడు, దానికి ప్రతిఫలంగా కాపరి ఒక్కడును మంద ఒక్కటే ఔతుంది (యోహాను 10:16).

పాత నిబంధనలో, కాపరుల క్రిందనున్నలాగుననే నరులను తన ప్రతినిధులనుగా దేవుడు నియమించుకున్నాడు; అలాగుననే, నేడు సంఘపు పెద్దలు కాపరులైయున్నారు (1 పేతురు 5:1, 2). దేవుని మందను కాయవలసినవారుగా పెద్దలు ఆజ్ఞాపింపబడ్డారు (అపొ. 20:28; 1 పేతురు 5:1-4). పాత నిబంధనలో గొప్ప కాపరికి తన క్రిందనున్న కాపరులు లెక్క చెప్పవలసినవారైయున్నట్టే, ప్రధాన కాపరికి కాపరులు లెక్క చెప్ప వలసినవారై యుంటారు (1 పేతురు 5:4).

ఒకనాడు ప్రధాన కాపరి వ్యక్తిగతంగా ప్రత్యక్షమౌతారు:

> ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తి సంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయనయొద్ద నున్నది. ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడచుచున్నది. గొర్రెల కాపరివలె ఆయన తన మందను మేపును తన బాహువుతో గొర్రెపిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును. పాలిచ్చువాటిని ఆయన మెల్లగా నడిపించును (యెషయా 40:10, 11).

## "రాజు"

అత్యున్నతమైన సింహాసనమునందు ఆయన మహిమ యొక్క అంచులు దేవాలయమంతా నిండుకొనేలా ఉన్న *Melek*, "రాజు"లా యెషయా దేవుని చూచాడు. "యెహోవా నిరంతరము రాజై యున్నాడు" (కీర్తన. 10:16ఎ). ఆయన రాజరికం అంతటను వ్యాపించియుంది: "జనములు చేదనుండి జారు బిందువులవంటివి, జనులు త్రాసుమీద ధూళివంటి వారు" (యెషయా 40:15ఎ). "యెహోవా ప్రళయ జలములమీద ఆసీనుడాయెను" (కీర్తన. 29:10ఎ), ఆయన నిర్ణయము తిరుగులేనిది, ఆయనిది అపరిమితమైన ఏక చక్రాధిపత్యం.

క్రైస్తవ యుగములో, "యుగములకు (లేక జనములకు) రాజైనవాడు" (ప్రకటన 15:3), పరలోకమందును భూమిమీదను సర్వాధికారాన్ని తన కుమారునికి యిచ్చాడు (మత్తయి 28:18). "అయితే నీవు రాజువా?" అన్న పిలాతు ప్రశ్నకు (యోహాను 18:37ఎ), "ఇందుకు నేను పుట్టాను; ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని" (యోహాను 18:37బి) అన్న ప్రభువైన యేసు యొక్క జవాబు అపార్థం చేయబడకూడదు. ఏదియెలాగున్నా, తన రాజ్యము యీ లోక సంబంధమైనది కాదు అన్న విషయాన్ని ఆయన గవర్నరుకు స్పష్టపరచాడు (యోహాను 18:36). ఈ లోక రాజ్యములన్నియు వాటి మహిమను అపవాది యిస్తాననినప్పుడు ఆయన నిరాకరించాడు (మత్తయి 4:8, 9). తన్ను వెంబడించినవారు ఆయనను రాజుగా చేయగోరినప్పుడు, ఆయన యిష్టపడలేదు

(యోహాను 6:15). యెరూషలేములోనికి గాడిదమీద ఆయన రాజుగా చెప్పబడుతూ ప్రవేశించాడు, ఆయనకు సైనికులు లేరు; కైసరకు ఆయన వ్యతిరేకియని ఎవరును ఆయనను భావించలేదు (యోహాను 12:15). వాస్తవానికి, ఆ సమయానికి ప్రభువైన యేసు యింకను రాజైయుండలేదు; ఆయన పరలోకానికి తిరిగి వెళ్లేవరకు రాజు కాడు. ఏదియెలాగున్నా, ఎవరి హృదయాలలో ఆయన ఏలుబడి చేయనారంభించాడో, తన్ను ప్రేమించిన ఆ జనులయొక్క యిష్ట పూర్వకమైన స్తుతిని ఆయన అంగీకరించాడు.

ప్రభువైన యేసు విధేయత చూపడం నేర్చుకొని (హెబ్రీ. 5:8), మరణాన్ని జయించి నప్పుడు (హెబ్రీ. 2:14), పరలోకానికి ఆరోహణుడయ్యాడు. పరలోకముయొక్క గవునులను ప్రభువైన యేసు సమీపించినప్పుడు, పరలోకము బహుగా ఉల్లసించుతుంది. ఆ కేక గుమ్మములను, తలుపులను దాటి వెళ్లింది:

> గుమ్మములారా, మీ తలలు పైకెత్తికొనుడి మహిమగల రాజు ప్రవేశించునట్లు
> పురాతనమైన తలుపులారా, మిమ్మును లేవనెత్తికొనుడి (కీర్తన. 24:7).

పరలోకపు గుమ్మములు, తలుపులు, “మహిమగల యీ రాజు ఎవడు?” అని విచారణ చేసినప్పుడు, “బలశౌర్యములుగల యెహోవా, యుద్ధశూరుడైన యెహోవా” అని జవాబు అందినట్టుంది (కీర్తన. 24:6) మరియు “సైన్యములకధిపతియగు యెహోవాయే. ఆయనే ఈ మహిమగల యెహోవా” (కీర్తన. 24:10).

వాస్తవమైన పట్టాభిషేకము ఆరోహణమైన పది దినాలకు నియమించబడింది; దేవుని ఏర్పాటును బట్టి అది పెంతెకొస్తు దినాన వచ్చింది. “– నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము” అని తండ్రియైన దేవుడు తన కుమారుని ఆహ్వానించాడు (కీర్తన. 110:1). కడపటి శత్రువు నశింపచేయబడేవరకు దేవునికి బదులుగా ఆయన (క్రీస్తు) ఏలుబడి చేస్తాడు (1 కొరింథీ. 15:25, 26). అలంకార భాషలో మాట్లాడుతూ ఉంటే, పెంతెకొస్తు ఆదివారమున దేవుడు తన కుమారుని మీద ఆనంద తైలాన్ని పోశాడు (హెబ్రీ. 1:8, 9), దాదాపు అది క్రీ.శ. 30, మే 26, కావచ్చు. క్రీస్తు “శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి, … రాజులకు రాజును ప్రభువులకు ప్రభువుగా” చేయబడ్డాడు (1 తిమోతి 6:15).

తన తండ్రియైన దేవుని సింహాసనంమీద ఆయన కూర్చుండియున్నా, ప్రభువైన యేసు యొక్క పరిపాలన శరీర సంబంధమైనదో లేక ఇంద్రియ సంబంధమైనదో కాదు. కృపవలన ఆయన సింహాసనము స్థాపింపబడును, దానిపై ఆసీనుడైయుండువాడు “విచారించుచు న్యాయము జరిగించుటకై తీవరించును” (యెషయా 16:5). ఆయన రాజ్యము “నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది” (రోమా 14:17).

మృతులలోనుండి సమస్త జనులను ఆయన లేపినప్పుడు, చివరి శత్రువైన మరణం నశింపజేయబడుతుంది (1 కొరింథీ. 15:26). ఆ సమయమందు రాజ్యమును ఆయన తన తండ్రియైన దేవునికి అప్పగిస్తాడు (1 కొరింథీ. 15:24). సమస్త జనులు, దేవదూత లతోపాటు, దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము, కుమారుడు కూడా “తనకు

సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును" (1 కొరింథీ. 15:28).

## "విమోచకుడు"

మానవాళితో దేవుని వైఖరిని కనుపరచే మరియొక పాత్ర *Go'el*, న్యాయమని వాదించువాడు, స్థిరపరచువాడు లేక విమోచకుడు అనేది. సామెతలు 23:10, 11లో సొలొమోనుచేతను మరియు యోబు 19:25-27లో యోబుచేతను వినియోగించబడింది.

### న్యాయమని వాదించువాడు

దేవుడు *Go'el*గా ఇశ్రాయేలుపట్ల పగ తీర్చుకొనువాడు, లేక వారిది న్యాయమని వాదిస్తాడు. సరిహద్దు రాళ్లను మార్చి భూమిని దొంగిలించడం ఆయన దృష్టికి తీవ్రమైన సంగతియై ఉంటుంది. ఆయన దృష్టిలో తీవ్రమైనది దిక్కులేని పిల్లల హక్కులను ఉల్లంఘించడం (సామె. 23:10). బాధింపబడినవానికి *go'el*, విమోచకుడు అవసరం. ఇది దేవుని పాత్రలలో ఒక దానిగా సొలొమోను గుర్తించాడు. "వారి విమోచకుడు బలవంతుడు, ఆయన వారి పక్షమున వ్యాజ్యెమాడునని" సొలొమోను అన్నాడు (సామె. 23:11).

యోబు బాధింపబడినప్పుడు - ఎవరు లేనివాడుగా, భార్యతో సహా తన శీలాన్ని శంకిస్తుండగా - తనకు స్నేహితులే లేనట్టు అతడెరుగు:

> అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును. ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత శరీరముతో నేను దేవుని చూచెదను; నా మట్టుకు నేనే చూచెదను, మరి ఎవరును కాదు నేనే కన్నులారా ఆయనను చూచెదను ... (యోబు 19:25-27).

తాను మృతి పొందకముందే దేవుడు అతని శీలాన్ని న్యాయమని వాదిస్తాడని అతనికి తెలియదు. తన జీవితంలో అది జరుగుతుందన్న విషయంలో అతడు నిరాశచెందాడు. కేవలం మృతినొంది ఆ వేదననుండి తాను తొలిగింపబడాలని కోరుకున్నాడు. అయితే తన్ను మంటినుండి లేవనెత్తి తన పక్షంగా వాదించే సజీవుడైన విమోచకుని అక్షయమగు కండ్లతో చూస్తానని అతడు నమ్మకం గలవాడైయున్నాడు.

### సొమ్ము యిచ్చి విడిపించువాడు

కొన్ని సార్లు *go'el* అనే పదం ప్రత్యేకించి సొమ్ము చెల్లించి విడిపించేవాడుగా సూచించబడ్డాడు. ఒక ఇశ్రాయేలీయుడు తన భూమి అమ్మునట్టు బలవంతపెట్ట బడినట్లయితే, మోషే ధర్మశాస్త్రమునుబట్టి అతని సమీప బంధువుడు దానిని కొనే ఆధిక్యతను పొందుతాడు (లేవీ. 25:23-25), అలాటి సమీప బంధువుడు *go'el*, విమోచకుడు అని పిలువబడ్డాడు. రూతు గ్రంథము ఒక రమ్యమైన మాదిరిని యిస్తుంది.

నయోమికి సమీప బంధువుడు విడిపించ నిరాకరించినప్పుడు, బోయజు ఆమె *go'el*, విమోచకుడుగా అయ్యాడు. అతడు ఆ భూమిని కొనడం మాత్రమే గాక, ఈ వ్యవహారములో అతడు ఒక వధువును కూడా పొందాడు.

బబులోను చెరలో ఉన్నవారికి దేవుడు *Go'el,* విమోచకుడును, సొమ్ము యిచ్చి విడిపించువాడునైయున్నాడు. నూతన హృదయం, నూతన ఆత్మతో వారిని జెరుబ్బాబెలు, ఎజ్రా, నెహెమ్యాల నాయకత్వంలో తిరిగి స్వదేశానికి తెచ్చాడు (యెహెజ్కేలు 36:26). ఇశ్రాయేలు యొక్క విమోచకుడు *Go'el,* బలవంతుడు; తన జనుల యొక్క కేసును ఆయన తీవ్రంగా వాదిస్తాడు (యిర్మీయా 50:34). వారి మార్గము పరిశుద్ధ మార్గమనబడును. అపవిత్రుడు ఆ మార్గమున పోకూడదు; అది విమోచింపబడినవారికి ఏర్పరచబడినది. వారు క్రొత్త హృదయము, క్రొత్త ఆత్మ కలిగినవారైతే, పరిశుద్ధమైన మార్గం స్పష్టంగా ఉంటుంది. మూఢులైనను దానిలో నడచుచు త్రోవ తప్పకయుందురు. విమోచింపబడినవారు పాటలు పాడుచు సీయోనుకు తిరిగి వస్తారు. వారి తలలమీద నిత్యానందముండును. వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు. దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును (యెషయా 35:8–10). ఇశ్రాయేలీయులకు సృష్టికర్తయగు దేవుడు, *Go'el*: "నేను నిన్ను విమోచించి యున్నాను" అని మరొక విశేషమైన సంగతిని గూర్చి చెప్పుకున్నాడు (యెషయా 43:1).

అన్య శక్తినుండి విడిపించడం అనేదానికంటే పాపంనుండి విమోచింపబడుట ఎక్కువైనది (కొలస్సీ. 1:14). విమోచన క్రయధనముగా తన్ను తాను అప్పగించుకొనిన క్రీస్తు యేసు ద్వారా దేవుడు ఈ విమోచనను ప్రసాదించాడు (మత్తయి 20:28). ఆయన తన "అమూల్యమైన రక్తాన్ని" అర్పించాడు (1 పేతురు 1:19). మొదటి నిబంధన కాలమునుండి జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుట మాత్రమే గాక (హెబ్రీ. 9:15), "సర్వలోక" పాపమునకు విమోచనం కలుగుతుంది (1 యోహాను 2:2). ప్రభువైన యేసు, *Go'el,* "విమోచకుడుగా," "నిత్య విమోచనను," "నిత్య స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానం తనకు విధేయులైనవారికి ప్రసాదించాడు" (హెబ్రీ. 9:11, 15).

## "తండ్రి"

దేవుడు నిజానికి తండ్రి కాదనే విషయం యింతకుముందే సూచింపబడింది. మన తండ్రిగా ఆయన పాత్ర, పాత నిబంధనలో బహుగా ఘనపరచబడే, హృదయ ఆహ్లాద కరమైన ఉదాహరణలలో ఒకటైయుంటుంది.[1]

### ఇశ్రాయేలు దేవుని జ్యేష్ఠ పుత్రుడుగా

ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలవారిని ఏకం చేసి, – అంటే ఒకే కుమారునిగా భావించి – దేవుడు తండ్రియన్నట్టు విశేష వర్ణన చేయబడింది. "ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్ఠపుత్రుడు" (నిర్గమ. 4:22). దేవుని జ్యేష్ఠపుత్రుడని వర్ణింపబడిన

ఇశ్రాయేలును ఫరో పంప నిరాకరించినయెడల, నేను "నీ జ్యేష్ఠపుత్రుని చంపెదను" (నిర్గమ. 4:23). దేవుని కుమారుడైన ఇశ్రాయేలు కఠిన దాస్యము చేయింపబడినప్పుడు, ఆ జనముపట్ల దేవుని ప్రేమ తండ్రి ప్రేమలా కనుపరచబడింది: "ఇశ్రాయేలు బాలుడై యుండగా, నేను అతనియెడల ప్రేమకలిగి నా కుమారుని ఐగుప్తులోనుండి పిలిచితిని" (హోషేయ 11:1). ప్రేమ, అక్కరగల తండ్రిగా, ఆయన ఇశ్రాయేలును కౌగలించుకొని, ఆయనే వారికి నడక నేర్పించాడు (హోషేయ 11:3).

## క్రైస్తవులు దేవుని జ్యేష్ఠ పుత్రులుగా

ఇశ్రాయేలు కాక యితర జనములును "దేవుని పిల్లలే" (అపొ. 17:29). అబ్రాహాము యొక్క అసాధారణమైన విశ్వాసమువలన, తమ పిల్లల అందరిలో (దేశాలలో) హెబ్రీయుల దేశం దేవుని యొక్క జ్యేష్ఠ కుమారునిగా భావింపబడ్డారు.

కుటుంబంలో జ్యేష్ఠుడు అనేది ప్రత్యేకమైన మెప్పైయుంది. తన తండ్రి ఆస్తిలో జ్యేష్ఠుడు రెట్టింపు వాటా పొందడం మాత్రమే గాక (ద్వితీయో 21:17), అతడు తండ్రియొక్క ఔన్నత్యాతిశయముగను, "బలాతిశయముగను" ఉండి, ప్రాధాన్యత, గౌరవము, అధికారం యివ్వబడతాడు (ఆది. 49:3). గనుక, జ్యేష్ఠ కుమారుడు యింటికి మహిమగా చూడ బడతాడు.

తన పిల్లలను ఘనపరచగోరి, జనముల మధ్య ఇశ్రాయేలును జ్యేష్ఠునిగా నిలిపాడు. అదే విధంగా, క్రైస్తవులను జ్యేష్ఠుల సంఘమని వారిని ఘనపరచడానికి దేవునికి అభీష్టమాయెను (హెబ్రీ. 12:23). వారు పరలోకమందు వ్రాయబడినవారు. ఈ ఉదాహరణలో, సృష్టిని ఆధారం చేసికొని సమస్త జనములు దేవుని పిల్లలుగా భావించ బడ్డారు – కాని, క్రొత్త సృష్టి అగుటవలన (2 కొరింథీ. 5:17), క్రైస్తవులు దేవుని జ్యేష్ఠునిగా భావించబడ్డారు, వారియందు ఆయన ఆనందిస్తాడు.

## దేవుని కుమారులగుట

ఏ ఉదాహరణ కూడా పరిపూర్ణమైనది కాదు. తండ్రి/బిడ్డ అనేది బహుగా తగినదైనా, కోరుకొనే విషయంలో బహు లోపమైనదైయుంటుంది. పుట్టాలా లేదా అనే విషయంలో బిడ్డకు ఏ విధమైన (ఛాయిస్) ప్రమేయం లేదు, కాని దేవుని కుటుంబంలోనికి ఆత్మ సంబంధంగా జన్మించడానికి ఒకడు కోరుకొనే తీరాలి (యోహాను 3:3–8).

ప్రకృతి సంబంధమైన జన్మవలన ఒకడు కుటుంబంలో సభ్యుడౌతాడు, అయితే దత్తత స్వీకారం అనేది మరొక మార్గం. దేవుని కుటుంబంలోనికి జనులు దత్తతవలన స్వీకరింపబడతారనేది లేఖనాలు వినియోగించిన మరొక విధానమైయుంది (గలతీ. 4:4–7).

## వ్యక్తిగతమైన శ్రద్ధ

అవసరతలు తీర్చుతూ తన పిల్లలయెడల శ్రద్ధ చూపని తండ్రిని ఎవడును ఊహించ లేదు.[2] మంచి తండ్రి వ్యక్తిగతమైన శ్రద్ధను యిస్తాడు. లేఖనాలు దేవుణ్ణి తండ్రిగా

పోల్చుతుండగా, అందులో ప్రత్యేకమైన అవసరతలు తీర్చబడడం అనేది చేర్చబడాలి. రాళ్లను, పాములను గాక, భూ సంబంధమైన తండ్రి రొట్టెను, చేపను యిస్తుంటాడు. అయితే యిది పరలోకపు తండ్రిని గూర్చి అత్యల్పమైన వర్ణన మాత్రమే. ఆయన హృదయం తన పిల్లలయొక్క అవసరతలచేత తాకబడుతుంది. వారి బాధలన్నిటిలో ఆయన బాధపడ్డాడు (యెషయా 63:9). "తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసి కొనుచున్నాడు" (కీర్తన. 103:13, 14).

## పెద్ద అన్న

ఉదాహరణగా లేఖనాలు ప్రభువైన యేసును క్రైస్తవులందరికి పెద్ద అన్నగా వర్ణించాయి. ఆయన వారిని తన సహోదరులని పిలుచుటకు సిగ్గుపడలేదు (హెబ్రీ. 2:11). అనేకులలో జ్యేష్ఠుడుగా (రోమా 8:29), ఆయన తన తమ్ముళ్లు, చెల్లెండ్లను పిలవడానికి సంతోషించాడు. వారి పక్షంగా ఆయన తండ్రితో మాట్లాడతాడు (1 యోహాను 2:1).

## పిల్లల యొక్క ప్రవర్తన

బిడ్డ తన తండ్రిని పోలి ఉంటాడు. అలాగే, వారి క్రియలలో దేవుని పిల్లలు వారి తండ్రిని పోలి పూర్ణంగాను ఎదిగినవారుగాను ఉంటారు. ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనడానికి వారు ప్రయత్నిస్తారు (ఎఫెసీ. 5:1; మత్తయి 5:48). శరీరమునకును ఆత్మకును కలిగిన ప్రతి విధమైన కల్మషమునుండి శుద్ధీకరింపబడ గోరినవారై సర్వశక్తుడగు దేవుని కుమారులును కుమార్తెలునై వారుంటారు (2 కొరింథీ. 7:1). యోగ్యుడైన కుమారుడు తన "తండ్రిని ఘనపరచుతాడు" (మలాకీ 1:6); సరిగా యోచించే కుమారుడు తన తండ్రిని దుఃఖపెట్టినందుకు వేదనపడతాడు (ఎఫెసీ. 4:30).

## ఇతర పిల్లలు

తండ్రికి సంబంధించిన ఉదాహరణ తండ్రి బిడ్డల బాంధవ్యాన్ని సూచించడం మాత్రమేగాక, బిడ్డకు బిడ్డకు మధ్య ఉన్న బాంధవ్యాన్ని సూచిస్తుంది. "ఒక తండ్రి" బిడ్డల మధ్య (మలాకీ 2:10), అన్యాయంగా నడుచుకొనడం వినియోగింపకూడనిదై యుంటుంది. దేవుని ప్రేమిస్తున్నానని చెప్పి, దేవుని పిల్లలను ప్రేమించకపోవడం తప్పు (1 యోహాను 4:20). ఒకడు తండ్రిని ప్రేమించినట్లయితే, దేవుని మూలంగా పుట్టిన యితరులను సహా ప్రేమించవలసియుంటుంది (1 యోహాను 5:1).

## "భర్త"

నరుల పక్షంగా దేవుడే ఉపయోగించిన అతి సన్నిహితమైనదియు, వ్యక్తిగతమైన దియునైన ఉదాహరణ, *'Ish*, "భర్త" అనేది. అన్నిటికంటెను అప్యాయతతో కూడిన ఉదాహరణ – ఏకత్వానికిని, ఎంతో అవసరమైన వెనువెంటనుండు సహవాసానికిని, ఎంతో లాభదాయకమైనదియు, ఎంతో సంతోషము అనుభవించునదియునైన బాంధవ్యం భార్య/భర్తల – *'Ish'ishshah* మధ్య ఉండేదే.

### ఇశ్రాయేలు

**నిశ్చయింపబడిన భార్యగా ఇశ్రాయేలు.** "తన యౌవనకాలమందు" (హోషేయ 2:15) దేవుని ప్రేమించి ఆయన ప్రపోజల్‌ను అంగీకరించినది (యిర్మీయా 2:2). అరణ్యంలోను విత్తనములు వేయదగని దేశంలో సహితం ఆయనను వెంబడించింది (యిర్మీయా 2:2).

**వేశ్యగా ఇశ్రాయేలు.** గాఢమైన నమ్మకమైన ప్రేమతో ఆరంభమైన వివాహము యిబ్బందికరంగా మారిపోయింది. భార్య "వేశ్యా" తనం చేసింది ఒక్కసారి కాదు – అనేకమార్లు, అనేకమంది విటకాండ్రతో (యిర్మీయా 3:1). "స్త్రీ తన పురుషునికి విశ్వాసఘాతకురాలగునట్లుగా ఇశ్రాయేలు వంశస్థులారా, నిశ్చయముగా మీరును నాకు విశ్వాసఘాతకులైతిరి; ఇదే యెహోవా వాక్కు" (యిర్మీయా 3:20). ఇశ్రాయేలుయొక్క విగ్రహారాధన, తప్పుడు నీతులు, వారి అపనమ్మకత్వమంతా, దేవుడు – తన భర్త *'Ish*కు విరోధంగా చేసిన వేశ్యాతనంగా భావించబడింది. "నేను వారి పెనిమిటినైనను; వారు ఆ నిబంధనను భంగముచేసికొనిరి యిదే యెహోవా వాక్కు" (యిర్మీయా 31:32). దేవునియొద్దనుండి తొలిగిపోవడంతో "బహుగా వ్యభిచరించియున్నారు" (హోషేయ 1:2).

"అది (ఇశ్రాయేలు) నన్ను మరచిపోయి నగలుపెట్టుకొని శృంగారించుకొని బయలు దేవతలకు ధూపమువేసి యుండుటను బట్టియు, దాని విటకాండ్రను వెంటాడియుండుటను బట్టియు నేను దానిని శిక్షింతును; ఇది యెహోవా వాక్కు" (హోషేయ 2:13). "ఆమె సిగ్గుమాలిన వేశ్యా క్రియలను జరిగించినది" (యెహెజ్కేలు 16:30), "వ్యభిచారిణియగు భార్య తన భర్తను త్రోసివేసి వేశ్యా కార్యాన్ని జరిగించింది" (యెహెజ్కేలు 16:32). "ఇశ్రాయేలూ నీవు వేరైన దానవు" (యెహెజ్కేలు 16:34), నీ వృత్తికి బహుమానం పుచ్చుకొనడానికి బదులు, నీ విటకాండ్రకందరికి "నీవే సొమ్మిచ్చుచు వచ్చితివి, బహుమానముల నిచ్చుచు వచ్చితివి" (యెహెజ్కేలు 16:33). ఇశ్రాయేలు, "పెనిమిటిని, బిడ్డలను విడనాడిన" స్త్రీవలెనయ్యింది (యెహెజ్కేలు 16:45), వ్యభిచరించింది (యెహెజ్కేలు 16:38).

**ఇశ్రాయేలు సంస్కరించబడింది.** మరియొకని భార్యయైన విశ్వాసఘాతకురాలైన భార్యను భర్త తిరిగి అంగీకరించడానికి ధర్మశాస్త్రము నిషేధించినా (ద్వితీయో. 24:1-4) ఇశ్రాయేలు యొక్క భర్త మాత్రం తన యొద్దకు తిరిగి రమ్మని కోరుతున్నాడు (యిర్మీయా 3:1; KJV). "తిరిగి రండి, నేను మీ యజమానుడను గదా" అని ఆయన అడుగు తున్నాడు (యిర్మీయా 3:14ఎ). అవిశ్వాసురాలైన భార్యను ఇశ్రాయేలుకు భర్తయైన

దేవుడు యింకా ప్రేమిస్తున్నాడు (హోషేయ 2:14), "బాల్యమున ఐగుప్తు దేశములోనుండి అది వచ్చినప్పుడు నా మాట వినినట్లు అది యిచ్చట నా మాట వినును" అనే ఒక క్రొత్త ప్రపోజల్ ఆయన చేశాడు (హోషేయ 2:15). క్రొత్త ప్రధానము శ్రేష్ఠమైన విధానంలో చేయబడింది:

> నీవు నిత్యము నాకుండునట్లుగా నేను నీతినిబట్టి తీర్పుతీర్చుటవలనను, దయా దాక్షిణ్యములు చూపుటవలనను నిన్ను ప్రధానము చేసికొందును. నీవు యెహోవాను ఎరుగునట్లు నేను నమ్మకమునుబట్టి నిన్ను ప్రధానము చేసికొందును (హోషేయ 2:19, 20).

"అది ఇచ్చటనుండి," … నా పురుషుడు Ishi, … " – భర్తయని నీవు నన్ను పిలుస్తావు" అని యెహోవా సెలవిచ్చాడు (హోషేయ 2:16).

**హృదయాన్ని తాకే ఉదాహరణ.** దేవుడు మోసగింపబడిన భర్తగా (హోషేయచేతను). అయోగ్యురాలైన భార్యను (గోమెరు) తిరిగి చేర్చుకొన్నట్టును హోషేయ గ్రంథం యొక్క వ్యాఖ్యానం అయ్యుండవచ్చు. ఈ వ్యాఖ్యానమే సరియైనదైయుంటే, అప్పుడు దేవుడు ఇశ్రాయేలును పెండ్లాడినట్టు కాలక్రమంలో, ఇశ్రాయేలువలె గోమెరు విశ్వాసఘుతుకురాలై వ్యభిచారంలోనే పిల్లలను కన్నది. అయినప్పటికిని, తన ప్రియురాలైన గోమెరు తిరిగి రావాలని హోషేయ వాంఛిస్తున్నాడు. ఎక్కువమంది భర్తలు హోషేయ ప్రేమించినంత గాఢంగా ప్రేమించరు. చట్టబద్ధంగా అతడు గోమెరుకు పరిత్యాగ పత్రికలు యిచ్చియుండ వచ్చు (ద్వితీయో. 22:22; 24:1 చూడు). దానికి బదులు, అతడు ఆమెతో ప్రేమతో మాట్లాడాడు.

హోషేయ యొక్క విన్నపాన్ని గోమెరు అంగీకరించి తిరిగి వచ్చింది; అయితే ఆమె యితర విటకాండ్రను వెదకుతూ రెండవమారు కూడా తిరిగిపోయింది. హోషేయ 3:2లో విటకాండ్రను ఆకర్షించగల శక్తి తగ్గిపోయినట్టు గుప్తం చేయబడింది; నిరాశలో ఆహారాన్ని నివాస స్థలాన్ని సంపాదించుకొనడానికి తన్ను తాను అమ్ముకొన్నట్లు మనం చూస్తాం. విశ్వాస ఘాతకురాలైన గోమెరును హోషేయ యింకను ప్రేమించి, బానిసత్వంలోనుండి ఆమెను కొనాలని అతడు భావన కలిగియున్నాడు. అతనియొద్ద పదిహేను తులముల వెండి, కావలసిన దానికి సగం మాత్రమే అతనియొద్ద ఉంది (నిర్గమ. 21:32 చూడు); ఏదుమ యవలు అతని యొద్దనున్న వెండితో కలిపితే గోమెరు విడుదలకు చాలినంత అయ్యింది. విశ్వాసఘాతకురాలైన గోమెరుపట్ల హోషేయకు ఉన్న గాఢమైన స్థిరమైన ప్రేమ అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులపట్ల దేవుడు కనుపరచిన ప్రేమను వెల్లడి చేస్తుంది.

### సంఘము

పాత నిబంధనలో ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు పెండ్లి చేయబడినట్టు చిత్రించబడినట్టుగా క్రొత్త నిబంధనలో సంఘము ఉంది. కళంకమైనా, ముడుతయైనా లేని మహిమగల సంఘంకొరకు క్రీస్తు తన సర్వాన్ని అర్పించుకున్నంత ప్రేమగలవాడుగా చెప్పబడ్డాడు.

భర్తగా క్రీస్తు యొక్క రెండు లక్షణాలు క్రొత్త నిబంధనలో ప్రత్యక్షమౌతాయి. ఒక దానిలో ఒక పాపి ఆయనలోనికి బాప్తిస్మము పొందినప్పుడు, తన్ను పెండ్లాడగోరిన వాని ప్రపోజల్ అంగీకరించినట్టౌతుంది (ప్రకటన 19:7-9). ఈ ఉదాహరణ ప్రకారము, బాప్తిస్మము ప్రభువైన యేసు ప్రపోజల్‌ను అంగీకరించి వివాహానికి ముందు ఎంగేజ్ మెంట్‌కు సూచనగా ఉంటుంది. క్రైస్తవుని యావత్ జీవితము వివాహానికి సిద్ధపడడమే ఔతుంది. వివాహానంతరం వారు నిరంతరం పరలోకంలో నివాసం చేస్తారు.

ఇంకొక ఉదాహరణలో, బాప్తిస్మం పొందే సమయంలో పాపి క్రీస్తుతో వివాహం చేయబడినట్టౌతుంది (ఎఫెసీ. 5:22-32; రోమా 7:4). క్రైస్తవ జీవితం యావత్తు అనింధ్యముగాను, కళంకములేనివాడవైయుండి, మచ్చలేని, యోగ్యమైన భార్యవంటి జీవితం జీవించవలసిన పని క్రైస్తవునిమీద ఉంది.

"భర్తగా" *'Ish* దేవుని సూచించే ఉదాహరణ పరిశుద్ధాత్మచేత రెండు నిబంధనలలో ఉపయోగించబడింది, తప్పక అధికమైన ఆప్యాయతతో కూడింది.

## "రక్షకుడు"

యెషయా యొక్క (చర్మపు) చుట్టలో దేవుడు తమకు *Moshia'* రక్షకుడని బబులోనుకు కొనిపోబడి, అణచబడుతున్నవారు చదివినప్పుడు ఎంతగా వారు ఆనందించారో! వారి చెరనుండి విడిపించి తమ స్వదేశానికి వారిని మరల చేర్చుతానని దేవుడు వాగ్దానం చేశాడు. యెషయా 43:3-7 యిలా అంటుంది,

> యెహోవానగు నేను నీకు దేవుడను, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడనైన నేనే నిన్ను రక్షించువాడను ... దూరమునుండి నా కుమారులను భూదిగంతములనుండి నా కుమార్తెలను తెప్పించుము. నా మహిమ నిమిత్తము నేను సృజించినవారిని నా నామము పెట్టబడిన వారినందరిని తెప్పించుము. నేనే వారిని కలుగజేసితిని వారిని పుట్టించిన వాడను నేనే.

తండ్రియైన దేవుడు, ప్రభువైన యేసుతో పరలోకం యొక్క ఏర్పాట్లన్నిటితో పాటు బబులోనులోనున్న యూదుల మధ్య *Moshia'* గా ఆయన పని యేసు ద్వారా జరిగించారు. ఆయన యేసు అని పిలువబడక పూర్వము, తాను "యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును" చేస్తాడని ఆయనను గూర్చి ప్రవచింపబడింది (యెషయా 49:6). పారసీక దేశపు రాజైన "కోరెషు మనస్సును ప్రేరేపించినప్పుడు యూదులను తమ స్వదేశానికి తరలి వెళ్లమని" ఆజ్ఞ బయలుదేరినప్పుడు ఆయన ఈ కార్యాన్ని జరిగించాడు (ఎజ్రా 1:1).

యూదులు అన్యదేశ బానిసత్వంనుండి యేసు *Moshia'* ద్వారా – దేవుడు రక్షించడం మాత్రమే కాదు, ఆత్మసంబంధమైన బహు దూరమైనవి కూడ ప్రవచింపబడ్డాయి: అన్యజనులను ఆయన పాపపు అంధకారంనుండి రక్షిస్తాడు. దేవుడు ప్రభువైన యేసుతో యిలా అన్నాడు, భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై

“అన్య జనులకు వెలుగైయుండునట్లు నిన్ను నియమించియున్నాను” (యెషయా 49:6). మహిమోన్నతమైన ఈ ఏర్పాటును నెరవేర్చడంలో, దేవుడు శరీరమును దాల్చి మరియ గర్భంలో జన్మించాడు. ముందుగా చెప్పబడిన ఆయన పని ప్రకారం, ఆయన యేసు, రక్షకుడు, తన ప్రజలను వారి పాపమునుండి రక్షించువాడు అని పేరు పెట్టబడ్డాడు.

శరీరమైయున్న దైవం, దేవుడు క్రీస్తునందు, బబులోనులో తాను ముందు చేసిన పనికన్న మించిన పనిని చేయడానికి బేత్లెహేమునకు వచ్చాడు. దేవుడు *Moshia*‘గా – అవును, యేసుగా – పాప దోషపు బంధకాల్లో ఉన్నవారిని రక్షించ వచ్చాడు. దేవునియొక్క ఏర్పాటు ప్రవచనాన్ని అనుసరించి, రక్షకుడుగా దేవునియొక్క కార్యము యూదులను అధిగమించి వెళ్లుతుంది. పరిమితి చేయబడింది ఆయనకు “స్వల్ప కార్యము” (యెషయా 49:6), మరియు దేవుని ప్రేమయొక్క పొడవు, వెడల్పు, లోతు, ఎత్తు గ్రహింపనశక్యం. వాస్తవంగా, కొర్నేలీ యింటితో ఆరంభించి, సమస్త జనములు “ఆయన నీతిని కనుగొనును, రాజులందరు (ఆయన) మహిమను చూచెదరు” (యెషయా 62:2), రక్షణ యొక్క ఉత్సాహాన్ని అనుభవింతురు.

*Moshia*‘, యేసు – రక్షకుడు మరియు దైవము – శిఖరాగ్రానికి చేరుకున్నాడు. ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువు అని ఒప్పుకొనునట్లును, ఆయన హెచ్చింప బడ్డాడు (ఫిలిప్పీ. 2:10, 11 చూడు).

## ముగింపు

దేవుడు తన ప్రజల పక్షముగా కార్యాన్ని జరిగిస్తాడు. ఆయన వారి న్యాయాధిపతి, కాపరి, రాజు. విమోచకుడుగాను, తండ్రిగాను ఉన్న ఆయన పాత్రలలో ఆయన జాగ్రత్త, మరియు అక్కర తెలియబడుతుంది. తనకు లోబడినవారితో ఆయనకున్న వ్యక్తిగతమైన బాంధవ్యం భార్య భర్తకున్న బాంధవ్యం వంటిది; ఈ విధంగా తన్ను వెంబడించువారితో ఆయన భర్తగా వర్ణించబడ్డాడు. పైగా, ఆయన వారి రక్షకుడైయుండి, వారి బాధలలోనుండి వారిని విడిపిస్తాడు.

దేవునితో అనుదినం మనం నడిచే నడకలో, మనలను నడిపించేవాడుగా, మనలను కాయువాడుగా, మనలను నిరంతరం కాపాడువాడుగా మనం చూడగలగాలి. నిజమైన దేవుడు మన ప్రతి అవసరతను తీర్చగలవాడైయున్నాడు.

---

సూచన

[1]క్రొత్త నిబంధనలో తండ్రియైన/దేవుడు అనేది పాత నిబంధనలోని యెహోవా/దేవుడు అనేదాని మీద గొప్ప ఇంప్రూవ్‌మెంట్ అని అనడం – కీర్తన. 68:5; 89:26; 103:13, 14; సామెతలు 3:12; యెషయా 43:6; 63:16; 64:8; యిర్మీయా 31:9; మరియు హోషేయ 1:10 వంటి అనేక లేఖనాల సందేశాన్ని అలక్ష్యం చేయడమే ఔతుంది. [2]మన అవసరతలకొరకు దేవుడు దయచేసే ఈవులకు “యెహోవా” అనే పాఠాన్ని చూడు.

## *'EL RO'I*: "చూచు దేవుడు"

హాగరు అనే ఐగుప్తీ బానిస పిల్ల, శారాయి అనే తన యజమానురాలి యొద్దనుండి పారిపోవుచు, దేవుడు తన్ను లక్ష్యపెట్టుతున్నట్టు కనుగొని అతిగా ఆనందించింది. తాను ఒంటరిగా ఉన్నట్టు ఆమె ఆలోచించినప్పుడు ఆమె యొక్క దుస్థితిని ఆయన చూచాడు (ఆది. 16).

దేవుడు (లేక దైవుదైనట్టు మాట్లాడగల దేవుని యొక్క ప్రత్యేకమైన ప్రతినిధి) మాట్లాడినప్పుడు, ఆమె సంతోషము, ఆశ్చర్యము ఆయనను *'EL RO'I*, "చూచు దేవుడు" అని పిలిచేలా చేశాయి (ఆది. 16:13). "బలవంతుడగువాడు" అని దేవుని వర్ణించడానికి వినియోగింపబడిన మాటయందు దేవునిగూర్చి మూడు విషయాలు ఆమె స్థిరపరచింది: ఆయన బలవంతుడు; ఆయన చూచువాడు; ఒంటరియై నిరాశలోనున్న వ్యక్తిని కూడా లక్ష్యపెట్టువాడైయున్నట్టు సూచింపబడింది.

## *HAI RO'I*: "నన్ను చూచు సజీవుడు"

ఆది. 16:14లో దేవునికి హాగరు వినియోగించిన పేరు: *Hai Ro'i* "నన్ను చూచు సజీవుడు" అనేది. దేవుని దూత ఆమెతో మాట్లాడినప్పుడు, షూరు మార్గములోని నీటిబుగ్గ యొద్దకు హాగరు చేరుకుంది. ఈ నీటిబుగ్గ "*Hai Ro'i* బావి" అని పిలువబడినట్టుంది. హాగరు దేవునికి యిచ్చిన వర్ణనకు ఒక హెచ్చయిన భావన చేర్చబడింది: తన్ను చూచిన దేవుడు బలవంతుడు, బావికి పేరుపెట్టడంలో ఆయన సజీవుడని ఎవరో కలిపారు.

## *MALAK YAHWEH*: "యెహోవా దూత"

దేవుని ప్రత్యక్షతకు ఆది. 16:7లో ఒక అసాధారణమైన రిఫరెన్స్: *Malak Yahweh*, "యెహోవా దూత." ఆ దూత కూడ దేవదూత *Malak 'Elohim* అని పిలువబడినట్టుంది. (న్యాయాధి. 6:20, 21).

**దేవుడు కాదు.** యెహోవా దూతను కొందరు దేవునికి మరియు క్రీస్తుకు సాటిగా చెప్పుతారు. నిజంగా, ఈ దూత "దేవుడు" అని పిలువబడ్డాడు (ఆది. 16:7, 13); కాని దేవదూతలు దేవుని సేవకులై ఉన్నందున (ప్రకటన 22:8, 9), దేవుడు కానందునను, దేవుడని అతనికి యివ్వబడిన పేరు ప్రత్యేకమైన భావంతో కూడినదై ఉండాలి. "నా పేరు అతనికున్నదని" దేవుడు ఆ దూతను గూర్చి చెప్పినందున (నిర్గమ. 23:20, 21),

అతడు దేవుని వ్యక్తిగతమైన ప్రతినిధియై ఉన్నందున దేవుడు అని పిలువబడి యుండ వచ్చు. వ్యక్తిగతమైన దేవుని ప్రతినిధిగా, తన్ను చూడడం దేవుని చూచినట్టుగా భావించ బడింది (ఆది. 32:24, 30; హోషేయ 12:4; న్యాయాధి. 6:22, 23). ఎలాటి అతిశయం లేకుండ, ఈ దేవదూత తాను దైవుడైయున్నట్టు మాట్లాడతాడు (ఆది. 16:10; 22:12). ఏదియెలాగున్నా, అతడు ప్రాతినిధ్యంగా దేవుడు మాత్రమేగాని; అతడు నిజానికి దేవుడు కాడు (కానేరడు). దైవుడైయుండడానికి బదులు, అతడు దేవునియొక్క సొత్తును, వర్తమానికుడునైయుండి, దేవునికిని అతనికిని వ్యత్యాసం కనుపరచుతూ, దేవుడు ఇశ్రాయేలీయులను వెంబడింపక, ఆయన దూతయే వారిని వెంబడించునట్లు వేరుపరచు కున్నాడు (నిర్గమ. 33:2, 3; న్యాయాధి. 2:1 చూడు). దీనికి తోడు, యెహోవా దూత ఆరాధింపబడడానికి నిరాకరించాడు (న్యాయాధి. 13:16), అది దేవుని విషయంలోనైనను, శరీరధారి కాక మునుపు ప్రభువైన యేసువలనను అది జరిగియుండేది కాదు.

**ఒక ప్రత్యేకమైన దూత.** యెహోవా దూత, దేవుడు కానందున, ఒక ప్రత్యేకమైన దూతయైయుండి తీరాలి. తనయందు దేవుని నామము ధరించియున్నందున అతడు ప్రత్యేకమైనవాడై, దేవుని ప్రత్యేకమైన ప్రతినిధియై ఉండాలి (నిర్గమ. 23:21). అతడు దేవుని సముఖమందు నిలిచియుండు గబ్రియేలైయుండవచ్చు (లూకా 1:19), ప్రభువైన యేసుకు మరియ తల్లియౌతుందనే వర్తమానాన్ని తెచ్చునట్లుగా అతడు ఘనపరచబడ్డాడు. మరోవైపు, యెహోవా దూత మిఖాయేలు అయ్యుండవచ్చు, ప్రధాన అధిపతులలో గొప్పవాడుగా బిరుదు పొందినవాడును (దానియేలు 10:13; 12:1), ప్రధాన దూతగాను (యూదా 9) అతడు పేర్కొనబడ్డాడు. క్రీస్తు ప్రభువు ఆకాశమందు ప్రత్యక్షమైనప్పుడు వినిపింపబడే శబ్దము అతనిదే కావచ్చు (1 థెస్స. 4:16 చూడు).

**దేవుని యొక్క వర్ణన.** దేవుని వ్యక్తిగతమైన ప్రతినిధిని తన పక్షంగా మాట్లాడడానికి గాను పంపినట్లు చూపడానికి “యెహోవా దూత” దేవ వ్యక్తిని వర్ణిస్తాడు. గనుక, దేవుని యొక్క వర్ణన, మానవునిపట్ల దేవునికున్న శ్రద్ధను ప్రతిఫలింపజేస్తుంది.

## *’EL-’ELOHE-YISRA’EL*: **“ఇశ్రాయేలు దేవుడే దేవుడు”**

ఆది. 33:18–20లో యాకోబు దేవునికి ప్రత్యేకమైన పేరును యిచ్చాడు: “ఏల్ ఎలోహేయి ఇశ్రాయేలు; ఇశ్రాయేలు దేవుడే దేవుడు.” షెకెమను ఊరికి సురక్షితముగా వచ్చి, యాకోబు అక్కడ ఒక బలిపీఠము కట్టించి, దేవుని గౌరవార్థం దానికి ఈ పేరు పెట్టాడు.

యాకోబు జన్మించినప్పుడు, అతని చెయ్యి ఏశావు మడిమెను పట్టుకొనియుండెను గనుక అతనికి యాకోబు అను పేరు పెట్టబడెను. యాకోబు అనగా “మడిమెను పట్టుకొనినవాడు” అని అర్థం. ఏశావు యొక్క జ్యేష్ఠత్వపు హక్కును ప్రమాణ పూర్వకంగా యాకోబు పొందాడు. తన జ్యేష్ఠత్వపు హక్కును తృణీకరించి, బుద్ధిపూర్వకంగా యిచ్చిన

దాన్ని యాకోబు పొందాడు. తన జ్యేష్ఠత్వపు హక్కును తృణీకరించి, బుద్ధిపూర్వకంగా అమ్మివేసికొన్న ఏశావు తన సహోదరుడైన యాకోబును చంప ప్రయత్నించుచుండెను.

యాకోబు నిరాశతో ఏశావు కోపమునుండి పారిపోయెను (ఆది. 27:41–44; 28:5). తరువాత, నేలమీద నిద్రించియుండగా లూజులో దేవుడు అతనికి ప్రత్యక్ష మాయెను, గొప్ప నెమ్మది పొందాడు (ఆది. 35:6–15). అతడు దేవుని సేవించుటకు ప్రమాణం చేసినట్టు విదితమే. అ ప్రమాణాన్ని మనస్సులో ఉంచుకొని 20 సంవత్సరములు సిరియాలో నివసించాడు. యథార్థవంతుడుగా జీవించాడు. లాబాను యొక్క మందను కాయుచు, “దుష్ట మృగములచేత చీల్చబడిన దాని విషయమై” తానే నష్టమును పెట్టుకొనెను (ఆది. 31:39). యాకోబు నిజానికి విలువైన జీవితాన్ని జీవించడానికి సమర్పించు కొన్నవాడే.

నిజాయితీపరుడైన యాకోబు తిరిగి పాలస్తీనాకు వస్తుండగా, ఏశావును గూర్చి ఇంకా భయంగలవాడై, తన ఆలోచనలను వంచనకుగాక దేవుని కృపను, దయను కోరుతూ దేవునికి ప్రార్థించెను: “నా సహోదరుడైన ఏశావు చేతినుండి దయచేసి నన్ను తప్పించుము” (ఆది. 32:11).

రాతంత్రయు యాకోబు మానవ రూపులో ఉన్న దేవునితో (వాస్తవానికి దూతతో, హోషేయ 12:3, 4), పోరాడిన తరువాత దేవుడు యాకోబు పేరు మార్చాడు. గత ఇరవై సంవత్సరాలు “యాకోబు” అనే పేరు అతనికి అన్యాయం చేసింది. గనుక, దేవుడు ఇప్పుడు అతనిని *Yisra'el* “ఇశ్రాయేలు” అని పిలిచాడు, దానికి “దేవునితో పోరాడు వాడు” అని అర్థం. యాకోబు యొక్క నూతనమైన పేరుకు అర్థాన్ని దేవుడు యిలా తెలిపాడు: “నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలే …” (ఆది. 32:28) “ఇశ్రాయేలు” అనే మాట “దేవుని కుమారుడు” అనే భావాన్నిస్తుంది.

మారిన ఈ మనిషి, ఇప్పుడు దేవుని రాజ కుమారుడు, ఏశావుతో సంతోషకరమైన కలయిక జరిగిన మీదట, ప్రశాంతంగా కనానులో ప్రవేశించాడు. వినయంతోను, కృతజ్ఞతతో కూడిన గౌరవంతోను అతడు దేవునికి ఒక బలిపీఠాన్ని కట్టాడు. తగినట్టుగానే దానికి ఏల్ ఎలోహేయి ఇశ్రాయేలు – “బలవంతుడు, ఆరాధనకు పాత్రుడు, యువ రాజు యొక్క బలవంతుడు” అని పేరుపెట్టాడు.

ఏల్ ఎలోహేయి ఇశ్రాయేల్ అనే బలిపీఠంమీద తొలిగా బలిని అర్పించినప్పుడు, అతడు ప్రాముఖ్యమైన అర్థసహితమైన ఆరాధనయొక్క అనుభవాన్ని యాకోబు పొందియుండవచ్చు. సమస్తమైన దుష్టత్వంనుండి తప్పించి, క్షేమంగా అతనిని కనానుకు తోడుకొని వచ్చేలా తన విషయమై శ్రద్ధ తీసికొనడానికి ఒక దూతను నియమించినట్టు ఇశ్రాయేలు దేవునియందు నమ్మికయుంచాడు (ఆది. 48:16).

## *'EL-BETHEL*: "బేతేలు దేవుడు"

దేవుని గౌరవార్థం ఇశ్రాయేలు మరొక బలిపీఠాన్ని కట్టి, ఆది. 35:7లో *'El-bethel* "బేతేలు దేవుడు" అని పేరుపెట్టాడు. ఏల్ ఎలోహేయి ఇశ్రాయేల్ అనే బలిపీఠాన్ని ప్రతిష్ఠ చేసి, షెకెమునుండి ఇశ్రాయేలు తన ప్రయాణాన్ని కొనసాగించినప్పుడు, ఒంటరివాడుగాను, కలతచెందినవాడుగాను, దుఃఖపడువాడుగాను ఉన్న సమయంలో దేవునిచేత ఆదరింపబడ్డాడే అదే స్థలానికి అతడు మరల తిరిగి వచ్చాడు. ముందు దాని పేరు లూజు, అయితే యాకోబు దానికి బేతేల్, అంటే "దేవుని ఇల్లు" అని పేరుపెట్టాడు. ఇరవై ఏండ్ల తరువాత తిరిగి వచ్చిన సందర్భంలో, దేవుని దర్శనానికిని, అతని మాట నిలబెట్టుకొనడానికిని గౌరవ సూచనగా ఇశ్రాయేలు మరొక బలిపీఠాన్ని కట్టి, *'El-bethel* అంటే, బేతేలు దేవుడు అని పేరుపెట్టాడు. బేతేలునొద్ద అతనికి ప్రత్యక్షమై తన్ను కాపాడతానని వాగ్దానం చేసిన దేవుడు ఆ వాగ్దానాన్ని నెరవేర్చాడు. తాను ఎక్కడ ప్రారంభమయ్యాడో ఆ స్థలానికి ఇశ్రాయేలు సమాధానంగా తిరిగి వచ్చాడు. అతడు కృతజ్ఞతగలవాడైయున్నాడు. *'El-bethel* మీద బలిని అర్పించినప్పుడు, కృతజ్ఞతతోను, ఘనపరచడంతోను ఇశ్రాయేలు మరొక ఆరాధనా అనుభూతిని పొందాడు.

## "సేవకుడు"

*'Ebed*, "సేవకుడు," అనే తొలి పేరు దేవుడు ఇశ్రాయేలుకు వర్తింపజేశాడు. ఈ దేశపు జనులు దేవుని ప్రజలైయున్నారు. అబ్రాహాము యొక్క విశ్వాస సంబంధులైన వీరిని – క్రీస్తును లోకంలోనికి తెచ్చే సాధనంగా దేవుడు ఏర్పరచుకున్నాడు. దేవుని దృష్టిలో, తన *'ebed*, సేవకుడైన ఇశ్రాయేలు, ప్రియుడై ఉన్నందున ఘనుడైయున్నాడు (యెషయా 43:4); అయినను, మూగ, గ్రుడ్డివాడైనందున ఈ సేవకుడు ఆయనను నిరాశపరచాడు (యెషయా 42:19). ప్రజలు వ్యర్థమైన దానియందు తమ బలమును ప్రయోగించారు (యెషయా 49:4), మరియు పాపం చేశారు (యెషయా 44:21, 22). పురుగుగా వారు వర్ణింపబడ్డారు (యెషయా 41:14).

ఈ విధంగా దేవుడు ఒక క్రొత్త సేవకుని, *'Ebed* ఎన్నుకున్నాడు (యెషయా 42:1), అతడు ఆయన ప్రాణమునకు ప్రియుడు. సేవకుడుగా అతని పని, యితర *'ebed*, ఇశ్రాయేలును విమోచించడం, మరియు వారి పాపములు మోయడంనైయుంది. ఇశ్రాయేలీయులకు సహాయం చేయడంలోనే ఈ *'Ebed* సేవకుడు పరిమితుడైయుండడు; అతడు అన్యజనులకు నీతినీ (యెషయా 49:1), భూదిగంతములవరకు రక్షణనూ (యెషయా 49:6) తెస్తాడు. పరిపూర్ణమైన *'Ebed* జ్ఞానంగా వ్యవహరిస్తాడు, ఎన్నడూ ఓడిపోడు, అధైర్యపడువాడు కాదు (యెషయా 42:4; 52:13). అతడు పరుల పాపాన్ని

భరించేవాడు (యెషయా 53:5, 6).

ఆదర్శప్రాయుడగు ఈ *'Ebed*, సేవకుడు, పరలోకంలో ఉన్నవాడై దైవ స్వభావమందు పాలుగలవాడైయున్నాడు; అతడు దేవుడైయున్నాడు (యోహాను 1:1). ఏదియెలాగున్నా, దేవుని సేవకుడైయుండడంలో, అతడు తన పరలోక సంబంధమైన అంతస్థును విడిచిపెట్ట కూడనిది అన్నట్టు దానినే హత్తుకొని యుండలేదు, కాని దాసుని స్వరూపాన్ని ధరించుకొనడానికి తన్ను తానే తగ్గించుకున్నాడు (ఫిలిప్పీ. 2:6, 7). భూమిమీద ఆయన బహు వినయముగల స్నేహితుడైయున్నాడు, చేయించుకొనడానికి రాలేదు, చేయడానికే వచ్చాడు (మత్తయి 20:25–28). ఆయన మన సేవకుడు (*'Ebed*) రూపంలోనే కాదు, హృదయములో కూడా. మురికి పాదాలు కడగడానికి ఆయన చిన్నబుచ్చుకోలేదు లేక ధర్మ సంకటంలో పెట్టబడలేదు; పాపం భరించేవాడిగా ఆయన చేసిన పనితో పోల్చి చూస్తే, ఈ హీనమైన సేవ అల్పమైనదిగా కన్పిస్తుంది. సిలువపైనుండి వ్రేలాడుతూ దేహం హీనంగా కన్పించినా, తన దేహంకంటే ఆయన ఆత్మ బలీయంగా ఉంది. తన హృదయంలో చంచలత్వం అనేది ఏదీ లేకుండ, తన నిజమైన సేవకు సారాంశంగా నిలిచింది, "ఆయన, కుమారుడై యుండియు ... విధేయత నేర్చుకున్నాడు" (హెబ్రీ. 5:8, 9).

సిలువపై, ఆయన తండ్రి, యేసు మరణమగునంతగా దుఃఖంలో ఉండడాన్ని చూచాడు. లోక పాపమంతటికి చెల్లింపబడే చాలిన క్రయధనంగా ఆ బోధను దేవుడు అంగీకరించాడు. దేవుడు ఆయనను మృతులలోనుండి లేపాడు. దీనుడైన తన సేవకుని పరలోకమందున్న అత్యున్నత సింహాసనానికి హెచ్చించాడు, అన్ని నామములకంటె పై నామము ఆయనకియ్యబడింది. ప్రభువైన యేసు, మన *'Ebed*, దేవుని యొక్కయు మానవాళియందలి యొక్క సేవకుడుగా వచ్చినా, చివరిగా ఈ మహా విశ్వానికి ప్రధానిగా చేయబడ్డాడు. సేవ చేయడంవలన ఆయన గొప్పవాడయ్యాడు.